ఆత్మహత్య చేసుకున్న కో డైరెక్టర్ శివ



శివ (ఫైల్)

యూసుఫ్‌గూడ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఒంటరి తనం, అనారోగ్య సమసలు తట్టుకోలేక ఓ సినిమా కో డైరెక్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలపిన వివరాల మేరకు.. మచిలీపట్నానికి చెందిన ఎస్.శివ(65) సినిమా డైలాగ్ స్క్రిప్ట్ రచయితగా, కో డైరెక్టర్‌గా విధులు నిర్వహించేవాడు. ఆయనకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలకు వివాహాలు అయిపోయాయి. కొంత కాలం క్రితం భార్యతో విబేదాలు రావడం వల్ల శివ బోరబండ రాజీనగర్‌లో ఇళ్ల అద్దెకు తీసుకుని ఒంటిరిగా నివాసం ఉంటున్నాడు. వయసుతో పాటు ఆరోగ్య సమస్యలు, ఒంటరి జీవనంతో అతను మనో వేదనకు గురైనట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం అతను నివసించే ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో డీఐ భూపాల్‌గౌడ్, అడ్మిన్ ఎస్సై నాగులు మీరా, ఎస్సై మనోజ్ సంఘటనా స్థలానికి వెళ్లి తలుపు తెరిచి చూడగా శివ ఫ్యానుకు ఉరి వేసుకొని ఉన్నాడు. మృతదేహం కుళ్లి విపరీతమైన దుర్వాసన వస్తోంది. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మూడు రోజుల క్రితం ఉరి వేసుకుని ఉండొవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

మ్యాన్‌హోళ్లను తెరిస్తే క్రిమినల్ కేసులు

నిబంధనలు ఉల్లంఘిస్తే వాటర్‌బోర్డు కఠిన చర్యలు

హైదరాబాద్ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో ఎక్కడైనా మ్యాన్‌హోళ్ల మూతలు తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వాటర్‌బోర్డు హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించి ఎవ్వరైనా మ్యాన్‌హోళ్ల మూతలను తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించింది. వర్షాకాలం నేపథ్యంలో.. ఎలాంటి ప్రమాదాలూ జరగకుండా ఉండేందుకు ఈ సూచనలు చేశారు. వాటర్‌బోర్డు యాక్ట్ -1989సెక్షన్74 ప్రకారం ఎవరైనా పౌరులు, అనధికార వ్యక్తులు అధికారుల అనుమతి లేకుండా మ్యాన్‌హోళ్లపై ఉన్న మూత తెరచినా, తొలగించినా నేరం. దీన్ని అతిక్రమించి, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తారు. నిందితులకు జరిమానా విధించడంతోపాటు కొన్నిసార్లు జైలు శిక్ష కూడా వేసే అవకాశముంది. అయితే నగరంలో ఎక్కడైనా మ్యాన్‌హోల్ మూత ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్లు గమనిస్తే వెంటనే వాటర్‌బోర్డు కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్‌చేసి సమాచారమివ్వాలని, దగ్గరలోని వాటర్‌బోర్డు కార్యాలయాల్లో నేరుగా సంప్రదించాలని ఎండీ సుదర్శన్‌రెడ్డి సూచించారు.

నగరంలో ప్రధానంగా వర్షం వస్తే మ్యాన్‌హోళ్లలో పడి మృతి చెందిన ఘటనలున్న నేపథ్యంలో వాటర్‌బోర్డు అప్రమత్తమైంది. మ్యాన్‌హోళ్లను తెరువకుండా నగరవాసుల్లో అవగాహన కల్పించడంతో పాటు హెచ్చరికలు జారీ చేసింది. అంతేగాకుండా ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు వాటర్‌బోర్డు తీసుకుంది.

ప్రజల్లో విస్తృత అవగాహనకు చర్యలు

వర్షాకాలంలో సీవరేజీ నిర్వహణలో సాధారణ పౌరులు ఎలా ప్రవర్తించాలి, ఎలా నడుచుకోవాలనే అంశాలపై వాటర్‌బోర్డు విరివిగా ప్రచారం చేస్తోంది. స్థానిక కాలనీల సంఘాలు, ఎస్‌హెచ్ గ్రూపుల సభ్యులతో ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. అంతేకాకుండా చేయాల్సిన, చేయకూడని పనులపై పత్రికలు, టెలివిజన్, ట్విటర్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి సమాయత్తమవుతోంది.

25వేలకు పైగా మ్యాన్‌హోళ్లకు సేఫ్టీగ్రిల్స్ బిగించారు. ప్రధాన రహదారుల్లో ఉన్న వాటిని కవర్స్‌తో సీల్ చేసి, రెడ్ పెయింట్ ఏర్పాటు చేశారు. మ్యాన్‌హోళ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రతి సెక్షన్ నుంచి సీవర్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో ఒక సీవరేజీ బృందాన్ని ఏర్పాటు చేశారు. వీరు ఉదయాన్నే క్షేత్రస్థాయిలో వారి పరిధిలోని ప్రాంతాలకు వెళ్లి పరిస్థితి పర్యవేక్షిస్తారు.

జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో పనులు

జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో పనులను చేయనున్నారు. వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్టీ), సేఫ్టీ ప్రోటోకాల్ టీమ్ (ఎస్పీటీ) వాహనాలను రంగంలోకి దింపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి రక్షణ పరికరాలను అందించారు. ఈ బృందాలకు కేటాయించిన వాహనాల్లో జనరేటర్‌తో కూడిన డీ వాటర్ మోటార్ ఉంటుంది. దీని సాయంతో వర్షపు నీటిని తొలగిస్తారు. చోకేజీ, వాటర్ లాగింగ్ పాయింట్లను జీహెచ్‌ఎంసీ అధికారుల సమన్వయంతో ఎప్పటి కప్పుడు క్లియర్ చేస్తారు. వీటితోపాటు ఎయిర్‌టెక్ మిషన్లు సైతం అందుబాటులో ఉన్నాయి. మ్యాన్‌హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలు (సిల్ట్)ని ఎప్పటికప్పుడు తొలగిస్తారు.



మ్యాన్‌హోల్‌కు ఏర్పాటు చేసిన సేఫ్టీగ్రిల్

గ్రూప్-2, 3లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్‌సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో త్వరలో జరుగనున్న గ్రూప్-2, 3లో ఉచిత శిక్షణ కోసం ఆసక్తి కలిగిన మైనార్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహ్మద్ ఇలియాస్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 45 రోజులపాటు ఉచిత కోచింగ్ ఇస్తామన్నారు. అభ్యర్థులు హైదరాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని, దరఖాస్తులను ఈనెల 18లోగా ఆబిడ్స్‌లోని తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్, నాంపల్లి హజ్‌హౌస్‌లోని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. తరగతులు జూన్ 19వ తేదీ నుంచి ప్రారంభమవుతాయన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040-23240134లో సంప్రదించాలని ఆయన సూచించారు.

అధిక డొనేషన్‌లు వసూలు చేస్తున్న ఏఈ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

- ఇండియన్ స్టూడెంట్ యూనియన్ డిమాండ్

హైదరాబాద్ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పేరుగాంచిన అటానమస్ ఇంజనీరింగ్(ఏఈ) కళాశాలలు విద్యార్థుల నుంచి అధిక డొనేషన్లను వసూలు చేస్తున్నాయని, వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు పాపని నాగరాజు డిమాండ్ చేశారు. ఆయా కళాశాలలు ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థుల నుంచి డొనేషన్ ఇతర ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నాయన్నారు. ప్రముఖ కళాశాలలతోపాటు సెకెండ్, థర్డ్ గ్రేడ్ ఉన్న కాలేజీలు కూడా కొత్త రూల్స్ పేరుతో లక్షలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అటానమస్ పేరుతో ఆయా కళాశాలలు ఎలాంటి నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా సీట్లను భర్తీ చేసుకుంటున్నాయని గుర్తుచేశారు. దీనిపై విద్యాశాఖ అధికారులు, సీఎం స్పందించి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.



విద్యాదాత పురస్కారాన్ని అందుకుంటున్న గోరుకంటి రవీందర్‌రావు

రవీందర్‌రావుకు విద్యాదాత పురస్కారం

హైదరాబాద్‌సిటీ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): యశోద ఫౌండేషన్, యశోద ఆస్పత్రుల గ్రూప్ వ్యవస్థాపకుడు గోరుకంటి రవీందర్‌రావుకు విద్యాదాత పురస్కారాన్ని వందేమాతరం ఫౌండేషన్ అందించింది. రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. అనాథ పిల్లలను విద్యార్థులుగా తీర్చిదిద్దడం, ఆర్థిక స్వాలంబనను సాధించుకోవడానికి సేవలు అందిస్తున్నందుకు ఆయనకు ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కమిషనర్ దేవసేన, జయప్రకాశ్‌నారాయణ, బీవీఆర్ మోహన్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర బదిలీలు.. సీఎం నిబద్ధతకు నిదర్శనం

- 4వ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్

మంగళ్‌హాట్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): దశాబ్ద కాలంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీల సమస్యను పరిష్కరించే దిశగా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు చేపట్టడం హర్షించదగ్గ విషయమని తెలంగాణ 4వ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ అన్నారు. మంగళవారం నాంపల్లి గృహకల్ప ప్రాంగణంలోని కార్యాలయంలో విలేకరు సమావేశం వారు మాట్లాడారు. ఇరు రాష్ట్రాల్లో పని చేస్తున్న ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఏపీ నుంచి తెలంగాణకు రావాలనుకునే ఉద్యోగుల విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల పట్ల రేవంత్ రెడ్డికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని, రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలన్నింటిని సీఎం పరిష్కరిస్తారనే నమ్మకం ఉందన్నారు. 4వ తరగతి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించేలా తమవంతు కృషి చేస్తామన్నారు.

'ఆరె కటికల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

రాంనగర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఆరె కటికల అభివృద్ధి, సంక్షేమానికి 500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆరె కటిక అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు భూంపల్లి అశోక్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వైన్స్ టెండర్లలో ఆరె కటికలకు 30 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీ డి గ్రూప్ నుంచి బీసీ ఏ గ్రూప్‌లో కల్పిస్తూ జీవో విడుదల చేయాలన్నారు. ఆరెకటికల మటన్ షాపులకు ఉచిత కరెంట్ సరఫరా అందించాలని, ఆరె కటిక మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.3 లక్షల బ్యాంకు రుణం ఇవ్వాలన్నారు.

చెట్టుకొమ్మలు కొట్టేశారు.. తొలగించేది ఎప్పుడో?



మధురానగర్ సీ-బ్లాక్‌లో కొట్టివేసిన చెట్టుకొమ్మలు

వెంగళరావునగర్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీ లోని పలు బ్లాకుల్లో విద్యుత్ తీగలకు చెట్టుకొమ్మలు అడ్డు ఉన్నాయని ఐదు రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సహకారంతో చెట్టుకొమ్మలను కట్ చేశారు. వాటిని రహదారి పక్కన, ఫుట్‌పాత్ పైన వేయడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆకులు ఎండిపోయి గాలి దుమారానికి రహదారిపై పేరుకుపోతున్నాయని పలుమార్లు అధికారులకు, సంబంధిత కాంట్రాక్టరుకు సమాచారం ఇచ్చినా, ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెట్టుకొమ్మలను ఎప్పుడు తొలగిస్తారని ప్రశ్నిస్తున్నారు.

వినూత్నంగా ఆలోచించే విద్యార్థులకు అవకాశాలు

- టీహబ్ సీఈవో శ్రీనివాస్ రావు



విద్యార్థుల నమూనాలను పరిశీలిస్తున్న టీ-హబ్ సీఈవో శ్రీనివాస్‌రావు

బంజారాహిల్స్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): వినూత్నంగా ఆలోచించే విద్యార్థులకు టీ-హబ్ ఎప్పుడూ తన సహకారాన్ని అందిస్తోందని టీ-హబ్ సీఈవో శ్రీనివాస్‌రావు మహంకాళి అన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ కాలేజీలో సుల్తాన్ ఉలూం ఎడ్యుకేషనల్ సొసైటీలోని ఎస్‌యూ నాలెడ్జ్ హబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్నోవేటర్స్ ఫెస్ట్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఇన్నోవేషన్, స్టార్టప్, హెల్త్‌కేర్ విభాగాల్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను ఆయన పరిశీలించి వారిని అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుకునే వయసులోనే ఇన్నోవేటివ్ ఐడియాలతో ఎంట్రీప్రెన్యూనర్లుగా మారితే ఉద్యోగాల కోసం ఎదురు చూడాల్సిన అవసరం ఉండదని, అలాంటి వారికి టీ-హబ్ అండగా ఉంటుందన్నారు. సరికొత్త ఐడియాలతో విద్యార్థులు ముందుకు రావాలని సూచించారు. ఈ ఇన్నోవేటర్స్ ఫెస్ట్‌లో ఎడ్యుకేషనల్ సొసైటీలోని ఫార్మసి, ఇంజనీరింగ్, లా, ఎంబీఏతో పాటు వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు 120 నమూనాలను ప్రదర్శించినట్లు సొసైటీ గౌరవ కార్యదర్శి జాఫర్ జావెద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మహ్మద్ వలియుల్లా, టీ-వర్క్స్ సీఈవో జోగేందర్ తనికెళ్ళ, ఎస్‌యూ నాలెడ్జ్ హబ్ సీఈవో డాక్టర్ మహ్మద్ అబ్దుల్ ముఖీత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిచి నడిస్తే ప్రాణాలకే ప్రమాదం

- ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్‌రాజు

బంజారాహిల్స్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): పాదచారులు ఆదమరిచి నడిస్తే ప్రాణాలకే ప్రమాదమని బేగంపేట ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు అన్నారు. బంజారాహిల్స్ హయత్ పాలెస్‌లో సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శంకర్‌రాజు మాట్లాడుతూ.. నగరంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 43శాతం మంది మృత్యువాత పడుతున్నారని చెప్పారు. 2023లో 280 మంది మరణించగా అందులో 121 మంది పాదచారులున్నారని గుర్తుచేశారు. పాదచారులు జీబ్రా క్రాసింగ్స్ నుంచి రోడ్డు దాటాలని సూచించారు. పాదచారుల కోసం ఏర్పాటు చేసిన బ్రిడ్జిలను ఉపయోగించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారు వెనుకాల కూర్చున్న వారు ఇద్దరు తప్పని సరిగా హెల్మెట్ వాడాలన్నారు. మైనర్లు ఎక్కువగా రాంగ్‌రూట్‌లో వెల్లడంతో పాటు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ట్రాఫిక్ జాం ఏర్పడుతోందన్నారు. విద్యావంతులు, వివేకవంతులు క్రమశిక్షణతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సమస్యలు తగ్గుతాయన్నారు.

జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శన ప్రారంభం



ఉత్పత్తులను పరిశీలిస్తున్న డాక్టర్ పద్మజా రెడ్డి

బంజారాహిల్స్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో జగదీష్ హస్తకళ ఎక్స్‌పో ఆధ్వర్యంలో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శనను మంగళవారం పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రఖ్యాత కూచిపూడి నృత్యకారిణి డాక్టర్ పద్మజా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె హాల్‌లో చేనేత కారుల వస్త్రోత్పత్తులను తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్‌లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ... దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేత కారులు, చేతిపని బృందాలు తమ సిల్క్ హ్యాండ్‌లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు. ఈనెల 16వ తేది వరకు ప్రదర్శన కొనసాగుతుందని చెప్పారు.

హృద్రోగ శాస్త్రాల అభివృద్ధి వేగవంతం కావాలి



కరోనరీ అనస్తోమోసిస్ వెట్ ల్యాబ్‌లో పాల్గొన్న ఔత్సాహిక వైద్యులు

బంజారాహిల్స్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): హృద్రోగ శాస్త్రాల అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు శస్త్ర చికిత్స నిపుణులు తమ నైపుణ్యాన్ని మరింత సానుకూలం చేసుకునేందుకు క్రమం తప్పని అభ్యాస సామర్థ్యం ఉండాలని కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కరోనరి అనస్తోమోసిస్ వెట్ లాబ్ కార్యశాల విజయవంతంగా ముగిసింది. కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ డా.గుత్తి రామసుబ్రహ్మణ్యం, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జాకబ్ జేమ్స్ రాజ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వైద్య కార్యశాల.. ఔత్సాహిక హృద్రోగ నిపుణులు పలు అంశాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ నైపుణ్యాలకు మెరుగులు దిద్దుకున్నారు. డా.గుత్తి రామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. శస్త్ర చికిత్స నిపుణులు తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడంతో పాటు వారికి వాస్తవిక పరిస్థితిపై అవగాహన కల్పించడంలో సహాయక వాతావరణం అందించే లక్ష్యంతో ఈ కార్యశాలను నిర్వహించామన్నారు. సదస్సులో పాల్గొన్నవారి అంకితభావం, నిబద్ధత, ఉత్సాహంతో పాల్గొన్నారని తెలిపారు. కేర్ ఆస్పత్రి సీఓఓ సయ్యద్ కమ్రాన్ హుస్సేన్ మాట్లాడుతూ, హృద్రోగ శాస్త్రాలను అభివృద్ధి చేయడంలో కేర్ నిబద్ధతకు మారుపేరుగా నిలిచిందన్నారు.

సీఎంను కలిసిన డాక్టర్ రఘురాం



సీఎం రేంవంత్ రెడ్డితో డా.రఘురాం

హైదరాబాద్ సిటీ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని ఉషా లక్ష్మి బ్రెస్ట్ కేన్సర్ ఫౌండేషన్ సీఈఓ, డైరెక్టర్ డాక్టర్ రఘురాం మంగళవారం సచివాలయంలో కలిశారు. భారతదేశంలో మహిళలను ప్రభావితం చేసే అత్యంత సాధారణ కేన్సర్ రొమ్ము అని, దాని నియంత్రణ మార్గాలపై సీఎంతో చర్చించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో పటిష్ఠమైన జనాభా ఆధారిత రొమ్ము కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనను డాక్టర్ రఘు రామ్ సమర్పించారు. డాక్టర్ రఘు రామ్ చేస్తున్న ప్రయత్నాలను సీఎం ప్రశంసించారు. ప్రతిపాదనను పరిశీలిస్తామని సీఎం హామీ ఇచ్చారని రఘురాం తెలిపారు.



- కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్‌ను ఢిల్లీలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న జూబ్లీహిల్స్ బీజేపీ నేతలు లంకల దీపక్‌రెడ్డి, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్‌కుమార్, కుంబాల గంగరాజు, తాతా రవి తదితరులు - యూసుఫ్‌గూడ, జూన్ 11(ఆంధ్రజ్యోతి)



- శ్రీనికేతన్ కాలనీలో మంగళవారం స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న జీహెచ్‌ఎంసీ డీసీ ప్రశాంతి, కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి - బంజారాహిల్స్, (ఆంధ్రజ్యోతి)



- ఖైరతాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్‌ను మంగళవారం కలిసి సోమాజిగూడలో నెలకొన్న సమస్యలను వివరిస్తున్న కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్ - బేగంపేట, జూన్ 11(ఆంధ్రజ్యోతి)



- బేగంపేటలోని మయూరి మార్గ్‌లో మూతబడిన రేషన్ షాపు నంబరు-899ను వెంటనే ఓపెన్ చేయించాలని మంగళవారం చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మయూరి మార్గ్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు శాస్త్రీ, కృష్ణ, కాంగ్రెస్ నేత రమేష్, కరుణాకర్ తదితరులు - బేగంపేట, జూన్ 11(ఆంధ్రజ్యోతి)



గాంధీ ఆస్పత్రిలో పూర్వవైద్య విద్యార్థితో సమావేశమైన గాంధీ వైద్యులు

'గాంధీ'కి రూ.50 లక్షల వైద్య పరికరాలు సాయం

అడ్డగుట్ట, జూన్ 11(ఆంధ్రజ్యోతి): గాంధీ మెడికల్ కాలేజీ పూర్వవిద్యార్థి ప్రవాంధ్ర వైద్యుడు గాంధీ ఆస్పత్రికి రూ.50లక్షల విలువ చేసే వైద్య పరికరాలను అందజేశారు. గాంధీ మెడికల్ కాలేజీ పూర్వవిద్యార్థి డాక్టర్ దినేష్‌రెడ్డి మంగళవారం గాంధీ ఆస్పత్రి గ్యాస్ట్రో విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో గాంధీ ఆస్పత్రికి రూ.50లక్షల విలువ చేసే వైద్య పరికరాలను వితరణ ఇచ్చారు. 20 ఏళ్లగా వైద్య వృత్తిలో ఉంటూ సామాజిక సేవలో పాల్గొంటున్నాని దినేష్‌రెడ్డి తెలిపరు. తెలంగాణ డెబలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడిగా ఎడ్యూకేషన్, అగ్రికల్చర్, హెల్త్‌కేర్, స్కిల్ డెబలప్‌మెంట్‌పై పరిశోధించిన డాక్టర్ దినేష్‌రెడ్డి నివేదికను గత ప్రభుత్వానికి అందజేసినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రవణ్‌కుమార్ డాక్టర్ దినేష్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

15న శరీర వైకల్యం ఉన్నవారికి ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్‌సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పోలీస్, ఆకార్ ఆశా ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15న శారీరిక వైకల్యం ఉన్నవారికి ఉచితంగా పరీక్ష, శస్త్రచికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తారని, పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న హాకా భవన్‌లోని భరోసా సెంటర్‌లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు ఉచిత పరీక్షలు నిర్వహించున్నట్టు తెలిపారు.



అభిని అభినందిస్తున్న కోచ్ శ్రీకాంత్ యాదవ్

రెజ్లింగ్‌లో బంగారు పతకం సాధించిన అభి

యూసుఫ్‌గూడ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీ స్టేడియంలో జరుగుతున్న పాపయ్య పహిల్వాన్ కేసరీ ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్-24లో ఎం.అబి తన సత్తా చాటాడు. ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన ఈ పోటీల్లో అభి 50 - 55 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి 'బాల్ కేసరి' బంగారు పతకాన్ని సాదించాడు. ఎం.అబి యూసుఫ్‌గూడ కోట్ల విజయబాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో రెజ్లింగ్ శిక్షణ తీసుకుంటున్నాడు. కోచ్ కాత్యం శ్రీకాంత్ యాదవ్ కేవీబీఆర్ స్టేడియంలో అభిని సన్మానించారు.

డ్రగ్స్ అమ్ముతున్న ఐదుగురు అరెస్ట్

మదీన, జూన్ 11(ఆంధ్రజ్యోతి): బెంగుళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి నగరంలో అమ్మటానికి ప్రయత్నిస్తున్న ఐదుగురు వ్యక్తులను మంగళవారం బహదూర్‌పురా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఆర్.రఘునాథ్ తెలిపిన వివరాల ప్రకారం.... అంబర్‌పేటకు చెందిన ఫైసల్, అతని భార్య బషరత్‌తోపాటు అంబర్‌పేటకే చెందిన అబ్రార్, చందులాల్ బారాదరికి చెందిన రహ్మత్, బెంగుళూరుకు చెందిన జునైద్ వీరి ఐదుగురు నార్కోటిక్ డ్రగ్స్‌కు తీసుకువచ్చి అమ్ముతుంటారు. అందులో భాగంగా బెంగుళూరు నుంచి డ్రగ్స్ తీసుకువచ్చిన కస్టమర్లకు అమ్మటానికి ప్రయత్నిస్తున్నారు. హసన్‌నగర్ వద్ద ఉన్నారని విశ్వసనీయ సమాచారం మేరకు బహదూర్‌పురా పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 2 లక్షల విలువ చేసే 34 గ్రాముల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

రూ. 10 కోట్లు కొల్లగొట్టారు

- యూట్యూబ్ చానళ్లలో ప్రచారం నిర్వహించిన కేటుగాడు
- శిక్షణ కోసం లక్ష ఫీజు వసూలు
- సహకరించిన భార్య, కొడుకు, అడ్వొకేట్
- నలుగురి అరెస్టు



సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసిన నిందితులు (ఫైల్ ఫొటోలు)

హైదరాబాద్ సిటీ, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మోసపోయే వారు ఉన్నంత కాలం మోసం చేసే వారు ఉంటారనడంలో అతిశయోక్తి లేదు.. ఏపీకి చెందిన శివయ్య సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం భార్య, కొడుకు, ఓ అడ్వొకేట్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. రెండు యూ ట్యూబ్ ఛానళ్ల ఏర్పాటుచేశారు. ఓ ఛానల్ ద్వారా ప్రకృతి వైద్యుడిగా శివయ్య ప్రచారం చేసుకొన్నాడు. మరో ఛానల్ ద్వారా రియల్ ఎస్టేట్‌లో డబ్బు సంపాదించేందుకు శిక్షణ ఇస్తామని చెప్పారు. శిక్షణ తీసుకునే వారి నుంచి రూ. లక్ష ఫీజు వసూలు చేశారు. మొత్తం రూ. 10 కోట్లకు పైగా వసూలు చేసి బిచాణా ఎత్తేశారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు విచారణ చేపట్టి మంగళవారం నలుగురిని అరెస్టు చేశారు. నగరంలో ఉంటున్న ఏపీకి చెందిన శివయ్య అలియాస్ శివకుమార్ భార్య స్వర్ణలత, కొడుకు జశ్వంత్, అడ్వకేట్‌తో కలిసి సులభంగా డబ్బు సంపాదించేందుకు పథకం వేశాడు. మీ మాంస, రీబూట్ పేరుతో రెండు యూట్యూబ్ ఛానళ్లు ప్రారంభించారు. ప్రకృతి వైద్యంపై అవగాహన ఉండటంతో మీమాంస ఛానల్ ద్వారా శివయ్య బీపీ, మధుమేహం, థైరాయిడ్, కేన్సర్ వ్యాధులకు సలహాలు, సూచనలు ఇచ్చేవాడు. నమ్మిన వారిని మభ్య పెట్టి రీబూట్ అనే మరో ఛానల్ ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో డబ్బు సంపాదనకంటూ శిక్షణ ఇచ్చేవాడు. ఇందుకు గాను లక్ష ఫీజు వసూలు చేసేవాడు. రియల్ రంగంలో పెట్టుబడి పెడితే తక్కువ కాలంలో లాభాలొస్తాయని నమ్మించాడు. నిజమని నమ్మిన 70 మంది లక్షల్లో పెట్టుబడి పెట్టారు. వారి నుంచి శివయ్య రూ.10.86 కోట్లు కొల్లగొట్టాడు. ఎంతకూ లాభాలు రాకపోవడంతో డబ్బులు ఇచ్చిన వారు నిలదీయగా తాను గత ప్రభుత్వంలో కొంతమంది పెద్దలకు బినామీ అని, నన్ను ఎవరూ ఏమీ చేయలేరని బెదిరించాడు. శివయ్య తీరుపై అనుమానం వచ్చిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా అరెస్టు చేశారు. అతడ్ని విచారించగా.. భార్య స్వర్ణలత, కొడుకు జశ్వంత్, అడ్వొకేట్ శ్రీనివాస్‌తో కలిసి మోసం చేస్తున్నట్టు చెప్పాడు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన శివకుమార్, అతని కొడుకు జశ్వంత్ గతంలో జైలు కెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చారు. మళ్లీ మోసాలకు పాల్పడుతున్నారు. మీమాంస, రీబూట్ పేరుతో జరిగే మోసాలను నమ్మొద్దని, ఆర్థిక మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీసీఎస్ డీసీపీ సూచించారు.

మ్యాన్‌హోళ్లను తెరిస్తే క్రిమినల్ కేసులు

- నిబంధనలు ఉల్లంఘిస్తే వాటర్‌బోర్డు కఠిన చర్యలు



మ్యాన్‌హోల్‌కు ఏర్పాటు చేసిన సేఫ్టీగ్రిల్

హైదరాబాద్ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో ఎక్కడైనా మ్యాన్‌హోళ్ల మూతలు తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వాటర్‌బోర్డు హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించి ఎవ్వరైనా మ్యాన్‌హోళ్ల మూతలను తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించింది. వర్షాకాలం నేపథ్యంలో.. ఎలాంటి ప్రమాదాలూ జరగకుండా ఉండేందుకు ఈ సూచనలు చేశారు. వాటర్ బోర్డు యాక్ట్ - 1989 సెక్షన్ 74 ప్రకారం ఎవరైనా పౌరులు, అనధికార వ్యక్తులు అధికారుల అనుమతి లేకుండా మ్యాన్‌హోళ్లపై ఉన్న మూత తెరచినా, తొలగించినా నేరం. దీన్ని అతిక్రమించి, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తారు. నిందితులకు జరిమానా విధించడంతోపాటు కొన్నిసార్లు జైలు శిక్ష కూడా వేసే అవకాశముంది. అయితే నగరంలో ఎక్కడైనా మ్యాన్‌హోల్ మూత ధ్వంసమైనా, తెరిచి ఉంచినట్లు గమనిస్తే వెంటనే వాటర్‌బోర్డు కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్‌చేసి సమాచారమివ్వాలని, దగ్గరలోని వాటర్‌బోర్డు కార్యాలయాల్లో నేరుగా సంప్రదించాలని ఎండీ సుదర్శన్‌రెడ్డి సూచించారు.

నగరంలో ప్రధానంగా వర్షం వస్తే మ్యాన్‌హోళ్లలో పడి మృతి చెందిన ఘటనలున్న నేపథ్యంలో వాటర్ బోర్డు అప్రమత్తమైంది. మ్యాన్‌హోళ్లను తెరవకుండా నగరవాసుల్లో అవగాహన కల్పించడంతో పాటు హెచ్చరికలు జారీ చేసింది. అంతేగాకుండా ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు వాటర్‌బోర్డు తీసుకుంది. 25వేలకు పైగా మ్యాన్‌హోళ్లకు సేఫ్టీగ్రిల్స్ బిగించారు. ప్రధాన రహదారుల్లో ఉన్న వాటిని కవర్స్‌తో సీల్ చేసి, రెడ్ పెయింట్ ఏర్పాటు చేశారు. మ్యాన్‌హోళ్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రతి సెక్షన్ నుంచి సీవర్ ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో ఒక సీవరేజీ బృందాన్ని ఏర్పాటు చేశారు. వీరు ఉదయాన్నే క్షేత్రస్థాయిలో వారి పరిధిలోని ప్రాంతాలకు వెళ్లి పరిస్థితి పర్యవేక్షిస్తారు.

ప్రజల్లో విస్తృత అవగాహనకు చర్యలు

వర్షాకాలంలో సీవరేజీ నిర్వహణలో సాధారణ పౌరులు ఎలా ప్రవర్తించాలి, ఎలా నడుచుకోవాలనే అంశాలపై వాటర్‌బోర్డు విరివిగా ప్రచారం చేస్తోంది. స్థానిక కాలనీల సంఘాలు, ఎస్‌హెచ్ గ్రూపుల సభ్యులతో ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. అంతేకాకుండా చేయాల్సిన, చేయకూడని పనులపై పత్రికలు, టెలివిజన్, ట్విటర్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి సమాయత్తమవుతోంది.

జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో పనులు

జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో పనులను చేయనున్నారు. వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (ఈఆర్టీ), సేఫ్టీ ప్రోటోకాల్ టీమ్ (ఎస్పీటీ) వాహనాలను రంగంలోకి దింపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి రక్షణ పరికరాలను అందించారు. ఈ బృందాలకు కేటాయించిన వాహనాల్లో జనరేటర్‌తో కూడిన డీ వాటర్ మోటార్ ఉంటుంది. దీని సాయంతో వర్షపు నీటిని తొలగిస్తారు. చోకేజీ, వాటర్ లాగింగ్ పాయింట్లను జీహెచ్‌ఎంసీ అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తారు. వీటితోపాటు ఎయిర్‌టెక్ మిషన్లు సైతం అందుబాటులో ఉన్నాయి. మ్యాన్‌హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలు (సిల్ట్)ని ఎప్పటికప్పుడు తొలగిస్తారు.

రూ.10కోట్లు కొల్లగొట్టారు

- యూట్యూబ్ చానళ్లలో ప్రచారం నిర్వహించిన కేటుగాడు
- శిక్షణ కోసం లక్ష ఫీజు వసూలు
- సహకరించిన భార్య, కొడుకు, అడ్వొకేట్
- నలుగురి అరెస్టు



మల్ల శివయ్య (ఎ1) | గడ్డెయ్య శ్రీనివాస్‌రావు (ఎ2) | మొల్ల స్వర్ణలత (ఎ3) | మోల జస్వంత్ (ఎ4)

సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసిన నిందితులు (ఫైల్)

హైదరాబాద్ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మోసపోయే వారు ఉన్నంత కాలం మోసం చేసే వారు ఉంటారనడంలో అతిశయోక్తి లేదు. ఏపీకి చెందిన శివయ్య సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందుకోసం భార్య, కొడుకు, ఓ అడ్వొకేట్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. రెండు యూట్యూబ్ ఛానళ్లు ఏర్పాటుచేశారు. ఓ ఛానల్ ద్వారా ప్రకృతి వైద్యుడిగా శివయ్య ప్రచారం చేసుకొన్నాడు. మరో ఛానల్ ద్వారా రియల్ ఎస్టేట్‌లో డబ్బు సంపాదించేందుకు శిక్షణ ఇస్తామని చెప్పారు. శిక్షణ తీసుకునే వారి నుంచి రూ.లక్ష ఫీజు వసూలు చేశారు. మొత్తం రూ.10కోట్లకు పైగా వసూలు చేసి బిచాణా ఎత్తేశారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు విచారణ చేపట్టి మంగళవారం నలుగురిని అరెస్టు చేశారు. నగరంలో ఉంటున్న ఏపీకి చెందిన శివయ్య అలియాస్ శివకుమార్ భార్య స్వర్ణలత, కొడుకు జశ్వంత్, అడ్వకేట్‌తో కలిసి సులభంగా డబ్బు సంపాదించేందుకు పథకం వేశాడు. మీమాంస, రీబూట్ పేరుతో రెండు యూ ట్యూబ్ ఛానళ్లు ప్రారంభించారు. ప్రకృతి వైద్యంపై అవగాహన ఉండటంతో మీమాంస ఛానల్ ద్వారా శివయ్య బీపీ, మధుమేహం, థైరాయిడ్, కేన్సర్ వ్యాధులకు సలహాలు, సూచనలు ఇచ్చేవాడు. నమ్మిన వారిని మభ్యపెట్టి రీబూట్ అనే మరో ఛానల్ ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో డబ్బు సంపాదనకంటూ శిక్షణ ఇచ్చేవాడు. ఇందుకుగాను లక్ష ఫీజు వసూలు చేసేవాడు. రియల్ రంగంలో పెట్టుబడి పెడితే తక్కువ కాలంలో లాభాలొస్తాయని నమ్మించాడు. నిజమని నమ్మిన 70మంది లక్షల్లో పెట్టుబడి పెట్టారు. వారి నుంచి శివయ్య రూ.10.86 కోట్లు కొల్లగొట్టాడు. ఎంతకూ లాభాలు రాకపోవడంతో డబ్బులు ఇచ్చిన వారు నిలదీయగా తాను గత ప్రభుత్వంలో కొంతమంది పెద్దలకు బినామీ అని, నన్ను ఎవరూ ఏమీ చేయలేరని బెదిరించాడు. శివయ్య తీరుపై అనుమానం వచ్చిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా అరెస్టు చేశారు. అతడ్ని విచారించగా.. భార్య స్వర్ణలత, కొడుకు జశ్వంత్, అడ్వొకేట్ శ్రీనివాస్‌తో కలిసి మోసం చేస్తున్నట్టు చెప్పాడు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన శివకుమార్, అతని కొడుకు జశ్వంత్ గతంలో జైలు కెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చారు. మళ్లీ మోసాలకు పాల్పడుతున్నారు. మీమాంస, రీబూట్ పేరుతో జరిగే మోసాలను నమ్మొద్దని, ఆర్థిక మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీసీఎస్ డీసీపీ సూచించారు.

అధిక డొనేషన్‌లు వసూలు చేస్తున్న ఏఈ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

ఇండియన్ స్టూడెంట్ యూనియన్ డిమాండ్

హైదరాబాద్ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పేరుగాంచిన అటానమస్ ఇంజనీరింగ్(ఏఈ) కళాశాలలు విద్యార్థుల నుంచి అధిక డొనేషన్లను వసూలు చేస్తున్నాయని, వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇండియన్ స్టూడెంట్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు పాపని నాగరాజు డిమాండ్ చేశారు. ఆయా కళాశాలలు ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థుల నుంచి డొనేషన్ ఇతర ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నాయన్నారు. ప్రముఖ కళాశాలలతోపాటు సెకెండ్, థర్డ్ గ్రేడ్ ఉన్న కాలేజీలు కూడా కొత్త రూల్స్ పేరుతో లక్షలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అటానమస్ పేరుతో ఆయా కళాశాలలు ఎలాంటి నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా సీట్లను భర్తీ చేసుకుంటున్నాయని గుర్తుచేశారు. దీనిపై విద్యాశాఖ అధికారులు, సీఎం స్పందించి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మహిళ అదృశ్యం



అనుషా

బౌద్ధనగర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): భర్తతో గొడవపడిన ఓ మహిళ ఇంట్లో నుంచి వెళ్లిపోయిన సంఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్‌నగర్‌కు చెందిన ఎన్.అనుషా(20), బాలరాజ్‌కు మూడు సంవత్సరాల క్రితం రెండో వివాహం జరిగింది. ఈనెల 6వ తేదీ ఉదయం 10గంటలకు అనుషా భర్తతో గొడవపడింది. పదకొండున్నర గంటల సమయంలో భర్త టీవీని రిపేర్ చేయించటానికి బయటకు వెళ్లాడు. వారెంటీ కార్డు కోసం అనుషాకు ఫోన్ చేయగా తీయకపోవటంతో ఇంటికి వచ్చి చూడగా తాళం వేసి ఉంది. తాళం తెరిచి లోపలకు వెళ్లి అనుషా ఫోన్ ఇంట్లో వదిలి వెళ్లిపోయింది. అనుషా కోసం పలుచోట్ల గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో తన భార్య కనిపించటంలేదని సోమవారం రాత్రి భర్త వారాసిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బోయిన్‌పల్లిలో..



హంసాబాయి

బోయినపల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. బోయినపల్లి చిన్నతోకట్టలో నివాసం ఉంటున్న బి.హంసాబాయి(56)కి భర్త లేకపోవడంతో గత కొంతకాలంగా తన సోదరుడు యాదయ్య నివాసం ఉంటున్న చిన్నతోకట్టలోనే ఓ రూమ్‌లో అద్దెకు ఉంటూ బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుంది. అయితే రెండురోజుల క్రితం ఇంటినుంచి బయటకు వెళ్లిన హంసాబాయి తిరిగి రాలేదు. రెండురోజులుగా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఇరుగుపొరుగువారిని, తెలిసినవారిని విచారించినా ఫలితం లేకుండాపోయింది. దీంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు మంగళవారం బోయినపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మిస్సింగ్ కేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

భారీ వాహనాలపై కేసు నమోదు

- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు

తిరుమలగిరి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): నియమ నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్‌ను తీసుకువెళుతున్న భారీ వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేస్తామని తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు హెచ్చరించారు. బొల్లారం ఫ్రీడమ్ ఫౌండేషన్ క్రాసింగ్ వద్ద ఓ భారీ వాహనం అధిక లోడ్‌తో కంకరను తీసుకుని వెళుతుండగా రోడ్డు మీద పడిపోయింది. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్న సమాచారం మేరకు కంకరను తొలగించారు.

15న భూమేశ్వరస్వామి ద్వితీయ వార్షిక మహోత్సవ వేడుకలు

మారేడుపల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ పికెట్‌లోని ప్రసిద్ధిగాంచిన శ్రీపంచభూత భూమేశ్వరస్వామి శివ పంచాయతన శివాలయ ద్వితీయ వార్షిక మహోత్సవ వేడుకలు ఈనెల 15వ తేదీన (శనివారం) అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. పూర్ణాహుతి, మహాసంప్రోక్షణము, అలంకరణ, హారతి, మంత్ర పుష్పము వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదే రోజు 10.30 నిమిషాలకు శివపార్వతుల కల్యాణ మహోత్సవ వేడుకను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు జెట్టి ఉమేశ్వరరావు ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావదాని ఆశీస్సులతో దేవాలయ ప్రధాన అర్చకులు ఆత్మకూరి తిరుమలేశ్ ఆచార్య పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమంఉంటుందని పేర్కొన్నారు.

80 కిలోల గంజాయి పట్టివేత

వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో 60 కిలోలు, నాగవల్లి రైలులో 20 కిలోలు



గంజాయి బస్తాలతో పట్టుబడ్డ నిందితుడిని చూపిస్తున్న వికారాబాద్ జీఆర్‌పీ పోలీసులు



నిందితురాలి అరెస్టు చూపిస్తున్న రైల్వే డీఎస్పీ జావేద్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలులో జనరల్ చెకింగ్ చేస్తున్న జీఆర్‌పీ పోలీసులు 60కిలోల గంజాయి బస్తాలను పట్టుకున్నారు. వికారాబాద్ జీఆర్‌పీ ఎస్సై శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ సలీమా ఆదేశాల మేరకు మంగళవారం వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో తనతోపాటు జీఆర్‌పీ కానిస్టేబుళ్లు శివరాజ్, దీపక్ కుమార్‌లు కలిసి తనిఖీ చేస్తుండగా ఆ సమయంలో రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలులో తనిఖీ చేయగా భారీ లగేజీ కలిగి ఉన్న ఒడిస్సాకు చెందిన సంజిత్‌కుమార్ భూయాన్(24)ను తనిఖీ చేయగా ఆరు బ్యాగులలో ఉన్న 60 కిలోల గంజాయి సరుకు ఉన్నట్లు తెలుసుకున్నారు. నిందితుడితో పాటు మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. విశాఖపట్నం నుంచి మహారాష్ట్రకు సరుకు తీసుకెళుతున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడి నుంచి రూ.15లక్షల విలువ చేసే సరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నారు.

రైలులో గంజాయి రవాణా నిందితురాలి అరెస్టు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జనరల్ చెకింగ్ చేస్తున్న రైల్వే పోలీసులకు నాగవల్లి ఎక్స్‌ప్రెస్ రైలులో 20కిలోల గంజాయితో పాటు నిందితురాలిని అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావేద్, ఎస్సై రమేష్, మాజీద్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ సలీమా ఆదేశాల మేరకు తాము ప్రతి రోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జనరల్ చెకింగ్ చేస్తున్నామని, మంగళవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫాం నెంబరు 7లో నాగవల్లి (నాందేడ్) ఎక్స్‌ప్రెస్ రైలు ఆగి ఉండడంతో వెంటనే జీఆర్‌పీ, ఆర్పీఎఫ్ కానిస్టేబుళ్లు రైలులో తనిఖీ చేస్తుండగా బోగిలో అనుమానంగా కనిపించిన మహారాష్ట్ర ఔరంగాబాద్, రాజావాడకు చెందిన సునీత సుక్దే పింపాలాను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆమె వద్ద ఉన్న లగేజీలో 20కిలోల గంజాయి ఉన్నట్లు తెలుసుకోవడంతో ఆమెతోపాటు గంజాయిని జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. గంజాయి సరఫరాలో వైభవ్, భైవలతోపాటు మరో వ్యక్తి ఉన్నట్లు సమాచారం ఉండగా ఈ ముగ్గురు ప్రస్తుతం పరారీలో ఉన్నారని డీఎస్పీ తెలిపారు. ఈ సరుకు విశాఖపట్నం నుంచి ఔరంగాబాద్‌కు తీసుకెళుతున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితురాలిని అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ముగ్గురి కోసం పోలీసులు గాలిస్తున్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

వరదనీటి సమస్యల నుంచి కంటోన్మెంట్‌ను కాపాడండి

- రేవంత్‌రెడ్డికి శ్రీగణేష్ వినతి

సికింద్రాబాద్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): వరదనీటి సమస్యల నుంచి సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్థానిక శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ విజ్ఞప్తి చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యునిగా ఎన్నికైన ఎన్.శ్రీగణేష్ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. కంటోన్మెంట్ ప్రజల సమస్యలను, కంటోన్మెంట్ అభివృద్ధిని గత ప్రభుత్వం పట్టించుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి మద్దతు లభించలేదని గణేష్ వివరించారు. వర్షాకాలంలో పలు కాలనీలు, బస్తీలు ముంపునకు గురికాకుండా రక్షించాలని కోరారు. దీనికి అవసరమైన నిధులు కేటాయించాలని, జీహెచ్‌ఎంసీలో మాదిరిగా డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను పంపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్పిడి మధుకర్, సదానంద్‌గౌడ్, మైసాని శేఖర్‌ముదిరాజ్, తేజ్‌పాల్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ జైపాల్‌రెడ్డి

పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

- ఏసీపీ జైపాల్‌రెడ్డి

బౌద్ధనగర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : శాంతియుతవాతావరణంలో మతాలకతీతంగా పండుగలను నిర్వహించుకోవాలని చిలకలగూడ డివిజన్ ఏసీపీ జైపాల్ రెడ్డి కోరారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని నామాలగుండు బీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన మైత్రీ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చిలకలగూడ డివిజన్ పరిధిలో చిలకలగూడ, వారాసిగూడ, లాలాగూడ పోలీస్‌స్టేషన్ల పరిధిలో సుమారు వందమంది వరకు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ త్వరలో బక్రీద్ పండుగ రానున్నదని, ఈ పండుగను ప్రశాంత వాతావారణంలో నిర్వహించుకోవాలని కోరారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకుని డివిజన్ పరిధిలో భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్లు అనుదీప్ (చిలకలగూడ), సైదులు (వారాసిగూడ), కరుణాకర్‌రెడ్డి(లాలాగూడ), కార్పొరేటర్లు సామలహేమ, సునీత, మాజీ కార్పొరేటర్ కందినారాయణ, ఎస్సైలు, సిబ్బంది, మైత్రీ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పవర్ బోర్‌వెల్ పనులు ప్రారంభం

మారేడుపల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు ఐదో వార్డు పరిధిలోని బాలాజీ నగర్‌లో ప్రభుత్వ నిధులతో మంజూరైన పవర్ బోర్‌వెల్ పనులను మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజ్వేల్ భరత్, తేలుకుంట సతీష్ గుప్తా, నాగేందర్ యాదవ్, కిరణ్, రావుల సతీష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గ్రూప్-2, 3లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్‌సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్‌సీ ఆధ్వర్యంలో త్వరలో జరుగనున్న గ్రూప్-2,3లో ఉచిత శిక్షణ కోసం ఆసక్తి కలిగిన మైనార్టీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహ్మద్ ఇలియాస్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 45 రోజులపాటు ఉచిత కోచింగ్ ఇస్తామన్నారు. అభ్యర్థులు హైదరాబాద్ జిల్లాకు చెందినవారై ఉండాలని, దరఖాస్తులను ఈనెల 18లోగా ఆబిడ్స్‌లోని తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్, నాంపల్లి హజ్‌హౌస్‌లోని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. తరగతులు జూన్ 19వ తేదీ నుంచి ప్రారంభమవుతాయన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040-23240134 లో సంప్రదించాలని ఆయన సూచించారు.

నేడు సాంఘిక నాటికల ప్రదర్శన

చిలకలగూడ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, లలిత కళాసమితి ఆధ్వర్యంలో బుధవారం సాంఘిక నాటికల ప్రదర్శనకి అన్ని ఏర్పాట్లు గావించినట్లు సమితి అధ్యక్షురాలు కె.పద్మజ, సంయుక్త కార్యదర్శి ఎస్.కె. బాషా ఒక ప్రకటనలో తెలిపారు. రైల్ నిలయం ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం ఆరు గంటలకి గోవాడ క్రియేషన్స్, హైదరాబాద్ వారిచే రచయిత సింహప్రసాద్ దర్శకత్వం డాక్టర్ వెంకట్ గోవాడ సందేశాత్మక నాటిక మూల్యం ప్రదర్శన, 7.15కి మల్లాది క్రియేషన్స్ వారిచే చీకట్లో చంద్రుడు (జబర్దస్త్ కళాకారులచే) రచన మల్లాది రవి కిరణ్, దర్శకత్వం టి.మురళీధర్ హాస్య నాటిక ప్రదర్శన. వ్యాఖ్యాతగా సమితి మాజీ కార్యదర్శి మంత్రి భుజంగరావు వ్యవహరించనున్నట్లు అందరూ ఆహ్వానితులేనని నాటక ప్రియులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా సూచించారు.



గాంధీ ఆస్పత్రిలో పూర్వవైద్య విద్యార్థితో సమావేశమైన గాంధీ వైద్యులు

'గాంధీ'కి రూ.50లక్షల వైద్య పరికరాలు సాయం

అడ్డగుట్ట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గాంధీ మెడికల్ కాలేజీ పూర్వవిద్యార్థి ప్రవాసాంధ్ర వైద్యుడు గాంధీ ఆస్పత్రికి రూ.50 లక్షల విలువ చేసే వైద్య పరికరాలను అందజేశారు. గాంధీ మెడికల్ కాలేజీ పూర్వవిద్యార్థి డాక్టర్ దినేష్‌రెడ్డి మంగళవారం గాంధీ ఆస్పత్రి గ్యాస్ట్రో విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో గాంధీ ఆస్పత్రికి రూ.50లక్షల విలువ చేసే వైద్య పరికరాలను వితరణ ఇచ్చారు. 20ఏళ్లుగా వైద్య వృత్తిలో ఉంటూ సామాజిక సేవలో పాల్గొంటున్నాని దినేష్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడిగా ఎడ్యుకేషన్, అగ్రికల్చర్, హెల్త్‌కేర్, స్కిల్ డెవలప్‌మెంట్‌పై పరిశోధించిన డాక్టర్ దినేష్‌రెడ్డి నివేదికను గత ప్రభుత్వానికి అందజేసినట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రవణ్‌కుమార్ డాక్టర్ దినేష్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సీఎంను కలిసిన డాక్టర్ రఘురాం



సీఎం రేంవంత్ రెడ్డితో డా.రఘురాం

హైదరాబాద్ సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డిని ఉషాలక్ష్మి బ్రెస్ట్ కేన్సర్ ఫౌండేషన్ సీఈఓ, డైరెక్టర్ డాక్టర్ రఘురాం మంగళవారం సచివాలయంలో కలిశారు. భారతదేశంలో మహిళలను ప్రభావితం చేసే అత్యంత సాధారణ కేన్సర్ రొమ్ము అని, దాని నియంత్రణ మార్గాలపై సీఎంతో చర్చించినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో పటిష్టమైన జనాభా ఆధారిత రొమ్ము కేన్సర్ స్ర్కీనింగ్ కార్యక్రమాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనను డాక్టర్ రఘురామ్ సమర్పించారు. డాక్టర్ రఘురామ్ చేస్తున్న ప్రయత్నాలను సీఎం ప్రశంసించారు. ప్రతిపాదనను పరిశీలిస్తామని సీఎం హామీ ఇచ్చారని రఘురాం తెలిపారు.

15న శరీర వైకల్యం ఉన్నవారికి ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్‌సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పోలీస్, ఆకార్ ఆశా ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15న శారీరక వైకల్యం ఉన్నవారికి ఉచితంగా పరీక్ష, శస్త్రచికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తారని, పబ్లిక్ గార్డెన్ ఎదురుగా ఉన్న హాకా భవన్‌లోని భరోసా సెంటర్‌లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



విద్యాదాత పురస్కారాన్ని అందుకుంటున్న గోరుకంటి రవీందర్‌రావు

రవీందర్‌రావుకు విద్యాదాత పురస్కారం

హైదరాబాద్‌సిటీ, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): యశోద ఫౌండేషన్, యశోద ఆస్పత్రుల గ్రూప్ వ్యవస్థాపకుడు గోరుకంటి రవీందర్‌రావుకు విద్యాదాత పురస్కారాన్ని వందేమాతరం ఫౌండేషన్ అందించింది. రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. అనాథ పిల్లలను విద్యార్థులుగా తీర్చిదిద్దడం, ఆర్థిక స్వావలంబనను సాధించుకోవడానికి సేవలు అందిస్తున్నందుకు ఆయనకు ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కమిషనర్ దేవసేన, జయప్రకాశ్‌నారాయణ, బీవీఆర్ మోహన్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



గాంధీ ఆస్పత్రిని సందర్శించిన ఎంపీ బలరాం నాయక్

గాంధీ వైద్యుల సేవలు భేష్

- త్వరలో ఎంపీల బృందంతో వస్తాం
- బలరాం నాయక్

అడ్డగుట్ట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో వైద్యుల సేవలు భేషుగ్గా ఉన్నాయని ఎంపీ బలరాంనాయక్ అన్నారు. మంగళవారం గాంధీ ఆస్పత్రిని ఆయన సందర్శించి పలు వివిధ విభాగాల్లో చికిత్స పొందుతున్న రోగుల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాంధీలో బలరాంనాయక్ మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీల మద్దతుతో ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం ఎక్కవ రోజులు మనుగడ సాగించలేదన్నారు. మరికొన్ని నెలల్లో దేశ రాజకీయాల్లో పెనుమార్పులు వస్తాయన్నారు. తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పనితీరు బాగుందని కితాబిచ్చారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు రాష్ట్రానికి తీసుకొస్తామన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాలకు పెద్ద పీట వేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మరో పదేళ్ల అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు వైద్యం అందించడంలో వైద్యుల సేవలు బేషుగ్గా ఉన్నాయన్నారు. మంచి వైద్యం అందుతుందని రోగులే చెబుతున్నారన్నారు. త్వరలో 8 మంది ఎంపీలతో కూడిన బృందం గాంధీ ఆస్పత్రికి వస్తామని చెప్పారు. ఎంపీ వెంట గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రవణ్ కుమార్, శాంతిశ్రీ, యూరాలజీ అనస్థీషియా ప్రొఫెసర్లు రవిజా గిర్దార్, శ్రీదేవి, ఆర్ఎంఓ బ్రహ్మేశ్వర్, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీహరి పాల్గొన్నారు.

ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ

అడ్డగుట్ట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు యువతీ యువకులకు ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ ఇవ్వనున్నట్లు వినూత్న సొల్యూషన్ ఎండి నామిని వెంకటేష్ తెలిపారు. సికింద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యూటీషియన్ 60 రోజుల శిక్షణ, టైలరింగ్ 45 రోజుల శిక్షణ అనంతరం సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ లీగల్ సలహాదారుడు నల్లబోతుల నిత్యానంద్, ట్రైనర్స్‌లు హరిత, మమత, శిరీష, సౌజన్య, శ్రీదేవి, అబ్రహంలు పాల్గొన్నారు.